RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 మంగళవారం30 జులై2024

Digital Edition


## కౌశిక్ రెడ్డి దురంకారాన్ని కొంచెం తగ్గించుకో: మంత్రి సీతక్క



మన సాక్షి గొంతుక డెస్క్:

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి మంత్రి సీతక్క అసెంబ్లీలో సోమవారం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఒకవైపు బస్సులు పెంచాలంటూనే, మరో వైపు ఆటో వాలాలపై మొసలి కన్నీరు కారుస్తున్న కౌశిక్ రెడ్డి నీ దురంహకారాన్ని తగ్గించుకో, నీలా దర్మార్గమైన నాలెడ్జ్ నాకు లేదంటూ తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ప్రజలకు సేవ చేసే నాలెడ్జ్ మాత్రమే నాకుందంటూ మంత్రి వ్యాఖ్యానించారు. దూర ప్రాంతాల్లో మాత్రమే బస్సులు నడుస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు బాగానే నడుస్తున్నాయని, బస్సులు పెంచి ఆటో కార్మికుల పొట్ట కొట్టాలా? అని ప్రశ్నించారు.ఆటో వాళ్లను రెచ్చగొట్టే రాజకీయం వద్దంటూ హితవు పలికారు. మహిళలకు, రైతులకు పథకాలు ఇవ్వద్దా? చెప్పండంటూ ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణం పట్ల విపక్షాల ఎమ్మెల్యే ధ్వంధ వైఖరిని ప్రదర్శిస్తున్నారని, అసలు ఉచిత బస్సు ప్రయాణంపై మీ వైఖరేంటో స్పష్టంగా చెప్పాలని సూచించారు...

## రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు




మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

సీఎం చంద్రబాబు చేపట్టిన రెవెన్యూ సమీక్షలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రజల పాసు పుస్తకాలపై తన బొమ్మల కోసం రూ.15 కోట్లు తగలేశారంటూ జగన్ ప్రభుత్వంపై చంద్రబాబు మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసు పుస్తకాలు ఇచ్చేందుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకోనుంది. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా ఏర్పాటు చేస్తుంది ప్రభుత్వం.మరోవైపు.. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి గత ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసిందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అంతేకాకుండా.. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చేందుకు రూ.650 కోట్లు ఖర్చయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్లు పాతమని చెప్పకున్నా.. తన బొమ్మల కోసం గ్రానైట్ రాళ్లు సిద్ధం చేశారని అధికారులు వెల్లడించారు.

## నంది అవార్డు కంటే గొప్పగా గద్దర్ అవార్డులు

మన సాక్షి గొంతుక డెస్క్



నంది అవార్డులంతా గొప్పగా డిసెంబర్ 9వ తేదీన గద్దర్ అవార్డులు ఇస్తామని గతంలో ప్రకటించానని. %౹౹౹% కానీ సినీరంగం నుంచి ఎలాంటి స్పందన రాలేదని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చెప్పారు. గద్దర్ అవార్డుల అంశంపై సినీరంగ ప్రముఖులు ప్రతిపాదనలతో ముందుకు రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కోరారు.డా.సి.నారాయణ రెడ్డి 93వ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో (సోమవారం) విశ్వంభర డా.సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రముఖ తమిళ రచయిత్రి, సరస్వతీ సమ్మాన్ పురస్కార గ్రహీత శ్రీమతి శివ శంకరికి విశ్వంభర డా.సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు.అనంతరం మాట్లాడుతూ.. డాక్టర్ సి. నారాయణరెడ్డి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన కేవలం యధాలాపంగా రచనలు రాయలేదని, ప్రతి విషయంలో లీనమై రాశారని వివరించారు. సి.నారాయణరెడ్డి స్మారకార్థం ఏం చేయాలనేది త్వరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఎవరైనా ఆయన రచనలను పుస్తకంగా రూపొందించాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అన్నారు

## ప్రశాంత్ కిషోర్ రాజకీయ పార్టీ జన్ సురాజ్ పార్టీ

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:



బీహార్ వేదికగా మరో పార్టీ రాబోతోంది. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున 'జన్ సురాజ్' పేరుతో పార్టీని స్థాపించబోతున్నట్లు ఆయన ఆదివారం వెల్లడించారు. లక్ష మంది ఆఫీస్ బేరర్లతో తన పార్టీ ప్రారంభం అవుతున్నాని వెల్లడించారు. పాట్నాలోని బాపు సభాఘర్‌లో జన్ సూరాజ్ ప్రచారం సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2న పార్టీని ప్రారంభిస్తున్నామని చెప్పారు.తాను జన్ సురాజ్ పార్టీకి నాయకత్వం వహించనని, పార్టీ సభ్యుల నుంచే నాయకులను ఎన్నుకుంటానని ఆయన చెప్పారు. మెరుగైన విద్య, ఉద్యోగాలు లేదా ఆరోగ్య సంరక్షణ కోసం బీహార్‌కు చెందిన తరువాతి తరం ప్రజలు రాష్ట్రం వెలుపలకు వెళ్లకుండా ఉండేలా కృషి చేయాలని ప్రశాంత్ కిషోర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాల కోసం మీరు కష్టపడాలని ప్రసంగంలో చెప్పారు. 2025లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ నాయకత్వం గురించి మాట్లాడుతూ.. ఏడుగురు సభ్యుల కమిటీ ఆగస్టు 15 నుంచి 20 వరకు పార్టీలోని 25 అత్యున్నత పదవులకు ఎన్నికలు నిర్వహిస్తుందని చెప్పారు. ఈ కమిటీలో సమస్తిపూర్ నుంచి డాక్టర్ భూపేంద్ర యాదవ్, బెగుసరాయ్ నుంచి ఆర్ఎన్ సింగ్, రిటైర్డ్ ఐఏఎస్ సురేశ్ శర్మ, సివాన్ నుంచి న్యాయవాది గణేష్ రామ్, తూర్పు చంపారన్ నుంచి డాక్టర్ నసీమ్, భోజ్‌పూర్ నుంచి రిటైర్డ్ ఐఏఎస్ అరవింద్ సింగ్, ముజఫర్‌పూర్ నుంచి స్వర్ణలతా సాహ్ని ఉంటారని కిషోర్ తెలిపారు

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా భరత్ భూషణ్

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్:

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా భరత్ భూషణ్ ఎన్నికయ్యారు. ఇప్పటి వరకూ ఛాంబర్ అధ్యక్షుడిగా పని చేసిన దిల్ రాజు పదవీ కాలం ముగియడంతో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి ఠాగూర్ మధు, భరత్ భూషణ్ బరిలో దిగారు. ఉపాధ్యక్ష పదవికి అశోకుమార్, వైవీఎస్ చౌదరి మధ్య పోటీ జరిగింది. దాదాపు 46 మంది సభ్యులు ఓటింగ్లో పాల్గొన్నారు. అధ్యక్షుడిగా భరత్ భూషణ్, ఉపాధ్యక్షుడిగా అశోక్ కుమార్ గెలిచారు. ప్రొడ్యూసర్స్, ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్, స్టూడియో సెక్టార్ లోని 46 మంది సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టగా అధ్యక్ష బరిలో ఉన్న భరత్ భూషణకు 29 ఓట్లు, ఠాగూర్ మధుకు 17 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్ష బరిలో ఉన్న అశోక్ కుమార్కు 28 ఓట్లు, వైవీఎస్ చౌదరికి 18 ఓట్లు వచ్చాయి.



## జగన్ ను మ్యూజియంలో పెట్టాలి

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



వైఎస్ జగన్పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి ధ్వజమెత్తారు. చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికి, ప్రజల తరఫున ప్రతి క్షణం ఆలోచించే వారికి మధ్య చాలా తేడా ఉంటుందని వైసీపీ చేసిన ట్వీట్పై షర్మిల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.వైఎస్ జగన్పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలువైఎస్ షర్మిల మరోసారి ధ్వజమెత్తారు. చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికి, ప్రజల తరఫున ప్రతి క్షణం ఆలోచించే వారికి మధ్య చాలా తేడా ఉంటుందని వైసీపీ చేసిన ట్వీట్పై షర్మిల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీకి వచ్చి నిలదీయండి అంటే నేను చంద్రబాబుకు కొమ్ముకాసినట్లు ఉందా అని మండిపడ్డారు. మీ మూర?త్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలని ఎద్దేవా చేశారు. అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే.. మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుందని అన్నారు. అద్దంలో మీకు ఇప్పుడు కూడా చంద్రబాబే కనబడుతున్నాడని విమర్శించారు.మాటలు చూస్తే జగన్ మీద ద్వేషమే కనిపిస్తోంది తప్ప.. ప్రజా సమస్యలు ఎక్కడా కనిపించడం లేదని వైసీపీ చేసిన విమర్శలపైనా షర్మిల సీరియస్ అయ్యారు. సోషల్ మీడియాలో నన్ను కించపరిచేంత ద్వేషం మీకు ఉంది.. మాకు ద్వేషం లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉందని స్పష్టం చేశారు. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా అని మండిపడ్డారు. తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకు ఉంది.. అది అధికార పార్టీనా.. లేక ప్రతిపక్షమా అన్నది ముఖ్యం కాదని స్పష్టం చేశారు.. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు! కాబట్టే తప్పు అన్నాం! చట్ట సభను గౌరవించకపోవడం తప్పు! కాబట్టే రాజీనామా చేయమన్నాం! అని తెలిపారు.వైఎస్సార్ విగ్రహాలు కూల్చేస్తే తానే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలను హెచ్చరించింది తానేనని షర్మిల గుర్తు చేశారు. అసలు మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఈరోజు వైఎస్సార్కు ఇంత అవమానం జరిగి ఉండేది కాదని అభిప్రాయపడ్డారు.

## తమిళనాడు జల్లికట్టు వేడుకలలో విషాదం

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్

తమిళనాడు జల్లికట్టు వేడుకలలో విషాదంనెలకొంది. శివగంగలోని కారైకుడిలో నిర్వహించినమంజువిరాట్టు కార్యక్రమంలో ఎద్దు దాడిలోఓయువకుడుమరణించాడు. ఎద్దును మచ్చిక చేసుకునే క్రమంలో ఈ ఘటనజరిగింది. ఎద్దు కుమ్మడంతో 28 ఏళ్ల వ్యక్తి మరణించాడు. ఈకార్యక్రమం కోసం మొత్తం 10 ఎద్దుల్ని తీసుకువచ్చారు. ప్రతీఎద్దుని 30 నిమిషాల పాటు మైదానంలో ఉంచుతారు. తొమ్మిదిమంది వ్యక్తులు వాటిని మచ్చిక చేసుకునేందుకుప్రయత్నించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మదురై, తిరుచ్చి, రామనాథపురం, పుదుకొట్టై సహా పలు జిల్లాల నుంచి ప్రజలు తరలివచ్చారు. అయితే, ఈ ఈవెంట్ నాలుగో రౌండ్లో సేలంకి చెందిన కార్తీక్ అనే యువకుడు దూసుకువెళ్తున్న ఎద్దును తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా, ఆ ఎద్దు అతడి ఛాతీపై బలంగా కమ్మింది. దీంతో వెంటనే కార్తీక నెలపై పడిపోయాడు. ఎద్దు కొమ్ముల కారణంగా గాయాలు కావడంతో పాటు బలంగా ఛాతీపై కుమ్మడంతో గుండెపోటుతో కార్తీక్ మరణించినట్లు వైద్యులు తేల్చారు.



# నారి శక్తి అవార్డు గ్రహీత సన్మాన సభను విజయవంతం చేయండి

### టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు

జులై 29 మన సాక్షి గొంతుక



ఆత్మకూరు మండల కేంద్రంలోని టీజేయూ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వచ్ఛంద సేవకురాలు శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి అందించిన సేవలను గుర్తించి జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్,ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారి శక్తి పురస్కారం 2024 అవార్డు ను హైదరాబాద్ లో ప్రధానం చేశారు.జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జులై 31 తారీఖున వేదిక ఎస్వి కాన్ఫరెన్స్ హాల్ భువనగిరిలో ఉదయం 11గం సన్మాన సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సన్మాన సభకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి,టీజేయూ మండల గౌరవ సలహా దారులు గుర్రాల నాగరాజు టీజేయూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్,టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టీజేయూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్,టీజేయూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్,టీజేయూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్,టీజేయూ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్,టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్,నోముల మల్లేష్ గౌడ్,మాతంగి శివ తదితరులు పాల్గొన్నారు,

### ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కర్తలు

# ఆగస్టు 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని

### జిల్లా ఇన్నోవేషన్ కో-ఆర్డినేటర్ వడ్డేపల్లి సుధీర్ ప్రకటనలో తెలిపారు




జులై 29 మన సాక్షి గొంతుక ఆత్మకూరు (ఎం)మండల పరిషరార ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నట్లు తెలిపారు.సరికొత్త ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తూ ఆవిష్కర్తలను ప్రోత్సహించడం జరుగుతుందని,ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోందని అన్నారు.అన్ని వర్గాలకు చెందిన ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు,వారి వినూత్నమైన ఆలోచనలు, ప్రాజెక్టులను సమర్పించవచ్చని,వచ్చే ఆగస్టు 15 వ తేదీన అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందన్నారు.గ్రామీణ ఆవిష్కర్తలను సాధికారపరచడంపై దృష్టి సారించి,తెలంగాణ అంతటా 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని,తద్వారా గ్రామీణ ప్రజలతో అనుసంధానం కావాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని,ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా జిల్లాకు ఒకరు చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తున్నారని తెలిపారు.తెలంగాణ మారుమూల గ్రామాల్లో కూడా నూతన ఆవిష్కరణల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావటమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా,అనుకూలంగా ఉండేలా రూపొందించబడిందని అన్నారు.ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 నెంబరుకు పంపించవచ్చని సూచించారు. దరఖాస్తులో పేరు,వయసు, ఫోటో,వృత్తి,గ్రామం, మండలం,ఆవిష్కరణ పేరు 100 పదాలకు మించకుండా ఆవిష్కరణకు సంబంధించిన వివరణ తప్పనిసరిగా పొందుపర్చాలని తెలిపారు. ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్)ఆవిష్కరణ పనితీరును ప్రదర్శించే రెండు వీడియోలు,అవసరమైన ఇతర వివరాలు పంపించాలని అన్నారు.వచ్చే ఆగస్టు 3 వ తేదీలోపు దరఖాస్తులు పంపాలని,అదనపు సమాచారం కోసం జిల్లా కో-ఆర్డినేటర్ సెల్ నెంబర్ 8555802433 ను సంప్రదించాలని ఆయన అట్టి ప్రకటనలో కోరారు,డిపిఆర్ఓ యాదాద్రి భువనగిరి జిల్లా,

### బీసీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ను

## మర్యాదపూర్వకంగా కలిసిన



ఖమ్మం 58 డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకుడు గార్లపాటి మురళి

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

హైదరాబాద్ లోనే బీసీ కార్పొరేషన్ ఆఫీస్ ట్యాంక్ బండ్ నందు ఉన్నటువంటి ఆఫీసులో బీసీ స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ను సాలువతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం 58 డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకుడు గార్లపాటి మురళి పలు సమస్యలను వివరించిన మురళి దీనికి సానుకూలంగా స్పందించిన బీసి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రవీంద్ర నాథ్ ఠాగూర్ సేవా పురస్కారం







జులై 29 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల నివాసి అయిన నీడ్స్ మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ (%చీ+టా%)ఎన్జీవో ఫౌండర్ కానుగంటి శ్రీశైలం కు రవీంద్ర నాథ్ సేవ పురస్కారం దక్కింది.నీడ్స్ ఎన్జీవో ద్వారా బాల కార్మికుల నిర్మూలన పై,బాలల హక్కుల పై అవగాహణ, రైతుల సమస్యలపై రైతు చట్టాల పై అవగాహనా, యువజన హక్కుల పై అవగాహనా మహిళా హక్కుల పై అవగాహన సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్,శ్రీ ప్రగతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని హోటల్ సుప్రభాత్ లో నిర్వహించిన కార్యక్రమం జబర్దస్త్ నటుడు అప్పారావ్,సీని నటుడు పృథ్వి రాజ్,హీరోయిన్ వాన్య ఆగర్వాల్,పోలీస్ అధికారి సీతయ్య ల చేతుల మీదుగా అవార్డు అందజేసీ సన్మానించడం జరిగింది. మరింత విస్తృత కార్యక్రమాలు చెపాడుతామని శ్రీశైలం అన్నారు.

# కె హెచ్ ఆర్ జన్మదిన వేడుకలు



జూలై 29 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు (యం) మండల కేంద్రములో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శులు నాతి మల్లికార్జున్ గౌడ్,గట్టు విశాల్,ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ డైరెక్టర్ కదిరె నవిన్,మల్ల క్రాంతి,బండ క్రిష్ణ యాదవ్,బొంత విఘ్నేష్,జెట్ట మహేష్,చుంచు నరేందర్,మహ్మద్ షరీఫ్,శిగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పౌరాణిక నాటక పోటీలు ముగిసాయి.

### కళాకారుల ప్రదర్శన అద్భుతం అంటూ కితాబ్

### మన సాక్షి గొంతుక / షాద్ నగర్ ప్రతినిధి:-




శ్రీవాణి సాంస్కృతిక సంస్థ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పౌరాణిక నాటక పోటీలను భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం వారి సౌజన్యంతో తేదీ 27, 28 జులై శనివారము ఆదివారము షాద్నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. రెండవ రోజు తేదీ 28 ఆదివారం రోజున, షాద్నగర్ మాజీ శాసనసభ్యులు టిఆర్ఎస్ నాయకులు ఎల్గనమోని అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉదయం 10 గంటలకి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిజెపి నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అందే బాబయ్య పురపాలక సంఘం చైర్మన్ నరేందర్ పాల్గొన్నారు. తేదీ 27 శనివారం రోజున 11 బృందాలు పాల్గొనగా... తేదీ 28 ఆదివారం రోజున 11 బృందాలు పాల్గొన్నాయి.పరిశీలించిన న్యాయ నిర్ణయితలు... సాల్వా చారి ,భవాని, జగదీశ్వర్ రెడ్డి, రామాచా ద్రోణాచారి ఈ నలుగురు న్యాయ నిర్ణయితలు విజేతలను ఎంపిక చేయడం జరిగింది.మొదటి బహుమతి మైత్రి కళాపరిషత్తు దేశాయపల్లి గ్రామం, మహమ్మదాబాద్ మండలం, పాలమూరు జిల్లా, శ్రీకృష్ణాంజనేయ యుద్ధం (కృష్ణకుచేల ఘట్టం) ప్రదర్శించారు. రెండవ బహుమతి స్వరళహరి కల్చరల్ అకాడమీ పాలమూరు వారు శ్రీకృష్ణరాయబారం నాటకంలోని (శయన దృశ్యం) ప్రదర్శించారు. మూడవ బహుమతి శ్రీ నవజ్యోతి కళానాట్యమండలి గంగాపురం, జడ్చర్ల శ్రీకృష్ణరాయబారం నాటకంలోని (శయన దృశ్యం)ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ చాటిన కళాకారులకు ముఖ్య అతిథులు నగదు తోపాటు ప్రశంస పత్రాలను అందజేశారు.కార్యక్రమము ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీవాణి సాంస్కృతిక సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కళాబంధు శ్రీ బండారి రమేష్, ప్రముఖ వ్యాపారవేత్త పాతూరు వెంకట్రావు, ఠాగూర్ హై స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, ప్రముఖ న్యాయాలధి చెంది మహేందర్ రెడ్డి, ఫరూఖ్ నగర్ మండలం మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొని

విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు.





# శివాలయంలో ప్రత్యేక పూజలు

జులై 29 మన సాక్షి గొంతుక



ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో గల శ్రీ రామలింగేశ్వర దేవాలయం లో గుడి చైర్మన్ గుండె గాని ఐలయ్య సోమవారం రోజున శివునికి ప్రత్యేక పూజ కంకర్యాలు నిర్వహించడం జరిగింది, ఐలయ్య మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దైవచింతన చేత మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గుడి పూజారి బాలగంగాధర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు,

## తెలంగాణ సంప్రదాయ ప్రతీక బోనాల పండుగ



మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో తెలంగాణ సంప్రదాయ ప్రతీక బోనాల పండుగ, సందర్భంగా అన్నారు లాల్ దర్వాజా మహంకాళి అమ్మవారు ఆయన సోమవారం దర్శించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు.ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్,లాల్ దర్వాజా మహంకాళి సింహ వాహిని ఆలయ పోతారాజ్ పోసాని అశ్విన్ ముదిరాజ్ ను వారి నివాసం మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువతో సత్కరించిన బీజేవైఎం మేకల ఆనంద్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో గ్రామ దేవతలకు ప్రత్యేక నైవేద్య సమర్పణ చేస్తారన్నారు.అందుకు బోనాల వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా జరుపుతారని చెప్పారు. ఇది తెలంగాణకే ఎంతో ప్రత్యేకమన్నారు. అంతేకాకుండా పోతురాజుల వీరంగాలు, శివసత్తుల కోలాటాలు బోనాల వేడుకలకు శోభను తెస్తాయని వివరించారు.తెలంగాణ వాసుల సంప్రదాయాల పరిరక్షణకు తామెల్లప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి దర్శించుకున్నవారిలోనీరటిరాజుముదిరాజ్,శంషాబాద్కౌన్సిలర్మేకలవెంకటేష్ముదిరాజ్,బొబ్బిలిదయనాధమెరుగుమురళి,బండి. రమేష్,ప్రసత్, బాలరాజ్,ప్రవీణ్,కృష్ణ,నాగరాజ్,శ్రీను,గణేష్,లడ్డు,నరేష్,శ్రీకాంత్,కుమార్,బద్రి,తరుణ్,ఉదయ్కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన సిద్దు గౌడ్

జులై 29 మన సాక్షి గొంతుక

ఆత్మకూరు (ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠమ్ జాతీయ మాసపత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా నోముల సిద్దూ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికి అక్రిడేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు,ముఖ్యంగా మా యాదాద్రి జిల్లాలో గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు కొందరికే ఇచ్చారని అవి కూడా పెండింగ్ లో ఉన్నాయని గుర్తు చేశారు,కొత్తగా మీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్ట్ కి అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని సౌకర్యాలు జర్నలిస్టులకి అందించాలని కోరారు.



# చెన్నూరు మండలం రాజన్న కాలనీ ఇళ్లస్థలాల పోరాట కమిటీ వివిధ సమస్యలపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని గారికి వినతి

మన సాక్షి గొంతుక, జూలై 29. (చెన్నూర్)



చెన్నూరు మండలం బావు రావుపేట శివారు రాజన్న కాలనీ వాసులు కరెంటు, మంచినీరు సౌకర్యం కోసం బోర్లు, రోడ్లు, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సింగరేణి పరిరక్షణ బస్సు ప్రారంభ సభకు హాజరైన ముఖ్యఅతిథి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారికి వినతి పత్రిక ఇవ్వడం జరిగింది. తమ్మినేని గారు స్పందించి పట్టాలు ఇచ్చి అన్ని సౌకర్యాలు కల్పించేంతవరకు మీ వెనకాల ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బోడంకి చందు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, కావి రవి మండల కార్యదర్శి కోటపల్లి, సమ్మక్క, ఉమారాణి, నాగజ్యోతి, నాగేష్, ,బోండ్ల సరిత, కరింభీ, పద్మా,శారద,రేణుక, కుమార్, శ్రీనివాస్, మధు, రమాదేవి, సత్తన్న, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం పట్టణ నాయకుడు బొల్లం దాసు ప్రథమ వర్దంతి

సీపీఎం జిల్లా కమిటీ నివాళులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని ఏసీ రెడ్డి నగర్ సీపీఎం నాయకుడు బొల్లం దాసు ప్రథమ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పూలమాల వేశారు.వారు మాట్లాడుతూ బోల్లం దాసు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తనదైన శైలిలో ప్రజలకు సేవలు అందించాడన్నారు. సిపిఎం పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించాడని నీతి నిజాయితీగా నిబద్ధతతో అంకితభావంతో పార్టీ ఇచ్చిన పిలుపులను తూచా తప్పకుండా అమలు చేసేవాడని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి,సుంచు విజేందర్,పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్,ఎర్ర డానియల్,కల్లెపు కుమార్,దేవరకొండ శేఖర్, బిచ్చాల కొమురయ్య,జోగు ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/లింఘాల గణపురం :



మండలంలోని వడిచెర్ల గ్రామానికి చెందిన కనుగంటి మరయ్య కుమారుల 1వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు లింఘాల గణపురం కాంటెస్ట్ జడ్పీటిసి పోరెడ్డి మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కోతి రాములు,యూత్ అధ్యక్షులు కానుగంటి సందీప్,సీనియర్ నాయకులు జోగు పరశు రాములు,కానుగంటి కిష్టయ్య,బొత్తకింది కృష్ణయ్య,పసునూరి ఉపేందర్ గారు, జోగు ఎల్లయ్య, కానుగంటి నర్సయ్య,గండి వెంకటయ్య,కానుగంటి ప్రభు కిరణ్, గండి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గద్దల మహేందర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/దూల్మిట్ట:



దూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గద్దల మహేందర్ ను నియమించారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి మరియు చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి కి ఈ ఎన్నికకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల సాయిలు కి,మరియు పార్టీ మిత్రులు ప్రజలకు, కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల సందర్భంగా ప్రజలకు పార్టీకి అనుసంధానంగా ఉంటూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పార్టీ ఎదుగుదలకు నిరంతరం శ్రమిస్తూ,ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తానని,అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

# వెంకంపేట గ్రామం లో భారీ వర్షాలకు తప్పిన పెను పెను ప్రమాదం

మన సాక్షి గొంతుక, జూలై 29. (చెన్నూర్)

చెన్నూర్ మండలం వెంకంపేట గ్రామం లో గత పది రోజుల నుండి కూరుస్తున్న భారీ వర్షలకి మోతే పోసక్క మోతే పెద్ద రాజయ్య వెంకంపేట గ్రామంలో అకాల వర్షం వల్ల ఇల్లు కూలిపోవడం జరిగింది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇల్లు కూలిపోవడంతో ఆ ఇంటి కుటుంబ సభ్యులు దుఃఖంలో కన్నీరు మున్నీరయ్యారు. కూలిపని చేసుకుంటూ జీవనం సాగించే నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.



# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్సీ శేరిసుభాష్ రెడ్డి

మన సాక్షి గొంతుక/ న్యూస్ మెదక్ ప్రతినిధి

హవేలీ ఘనపూర్ మండలము బురుగుపల్లి గ్రామానికి చెందిన భీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త మెరబోయిన వెంకటేష్ ఇటీవల కాలంలో హార్వెస్టర్ ప్రమాదంలో ఒక కాలు పూర్తిగా కోల్పోవడంతో వెంకటేష్ కాలు శస్త్రచికిత్స నిమిత్తం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారు అక్షరాల రెండు లక్షల రూపాయల చెక్కును ఆర్థిక సహాయం కింద అందించారు,దీనితోపాటు కృత్రిమకాల చికిత్స కోసం తన యొక్క సహా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా వారి కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటానని ఈ సందర్భంగా వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో హవేలి ఘనపూర్ మాజీ ఎంపీపీ శ్రీ నారాయణ రెడ్డి గారు, మాజీ సర్పంచులు చేన్న గౌడ్,మైపాల్ రెడ్డి,శ్రీను నాయక్,యామిరెడ్డి,సాయగౌడ్,శ్రీనివాస్,కిషన్ నాయక్,మేకల సాయిలు,మాజీ ఎంపీటీసీలు సిద్ధి రెడ్డి,శ్రీనివాస్,రాజు,మంగ్యా నాయక్,మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ గారు,యువ నాయకులు సాప ప్రశాంత్,సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ సెల్ అధ్యక్షున్ని సన్మానించిన కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమించబడినటువంటి ఘనగాని మహేందర్ ని జనగామ డిసిసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ మరియు నియోజకవర్గ కిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్ కలిసి శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ మరియు కొమ్మూరి ప్రతాపరెడ్డి హక్కున చేర్చుకుంటారని వారు కొనియాడడం జరిగింది అన్నారు. ఒక దళిత బిడ్డకు దక్కిన అరుదైన గౌరవంగా భావించారని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

